నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

యాదాద్రి భువనగిరి

మంగళవారం 28 నవంబర్ 2023
TUESDAY, NOVEMBER 28, 2023
YADADRI BHUVANAGIRI
పేజీలు : 12
PAGES



ఆత్మకూరు(ఎం)లో గౌడ్‌లలో ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, పక్కన బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద భిక్షమయ్యగౌడ్, సూగాని హరిశంకర్ గౌడ్

## సీఎం కేసీఆర్ పాలనలోనే గీత కార్మికుల సంక్షేమం

2లో..

అనేక పథకాలతో ఆదుకున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం

ఎక్స్‌గ్రేషియా రూ.2 లక్షల నుంచి 5 లక్షలకు పెంపు

గౌడ్‌ల ఆత్మీయ సమ్మేళనంలో ఆ పార్టీ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడగానే ప్రతి గీత కార్మికుడికి సైకిల్ మోటర్లు : మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్

## కాంగ్రెస్ హామీలు నీటిమీది బుడగలే..



ఆ పార్టీ నాయకులకు పదవుల వ్యామోహం తప్ప అభివృద్ధి పట్టదు

పదేండ్లలో ఎన్నో ప్రగతి పనులు పూర్తి చేసుకున్నాం

మరోసారి అవకాశమిస్తే మీ సేవకుడిగా పనిచేస్తా..

ఎన్నికల ప్రచారంలో బీఆర్‌ఎస్ భువనగిరి అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

బీబీనగర్‌లో ప్రజలతో కలిసి డ్యాన్స్ చేస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

3లో..

## నేటితో ప్రచారానికి తెర

ఉమ్మడి జిల్లా అంతటా హోరెత్తిన ప్రచారం

12 చోట్ల బీఆర్‌ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ సభలు

పలు చోట్ల కేటీఆర్, హరీశ్‌రావుల రోడ్‌షోలు

పక్కా ప్రణాళికతో సాగిన బీఆర్‌ఎస్ ప్రచారం

అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ఎజెండా

కాంగ్రెస్, బీజేపీ అగ్రనేతలు సైతం జిల్లాకు

మరోసారి గులాబీదే ఆధిపత్యమని సర్వత్రా చర్చ

10లో..

సమైక్య పాలనలో వ్యవసాయం అంటేనే విరక్తి పుట్టేలా చేసిన కాంగ్రెస్ పార్టీ మరోసారి అదే తరహా కుట్రలకు తెరలేపింది. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో వ్యవసాయం పచ్చబడడం, రైతు తలెత్తుకుని తిరుగడం అస్సలు ఆ పార్టీకి గిట్టడం లేదు. అందుకే అధికారమిస్తే ఇది చేస్తాం..అది చేస్తాం అంటూ ఆ పార్టీ నేతలు తిరోగమన మాటలు మాట్లాడుతున్నారు. 24 గంటల కరెంట్ తీసి 3 గంటల కరెంట్, దాని కోసం 5హెచ్‌పీ మోటర్లను పీకేసి 10హెచ్‌పీ మోటర్లను, విభజించు, తగదా పెట్టు అనే రీతిలో రైతు బంధును, ధరణి తీసి భూమి హక్కులను రైతుల నుంచి గుంజి కౌలుదారులకు వంటివెన్నో చేస్తామని బాజాప్తా ప్రకటిస్తున్నారు. స్వరాష్ట్రంలో నిశ్చింతగా ఉంటున్న రైతుల గుండెల్లో కాంగ్రెస్ నేతల మాటలు గుబులు పుట్టిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వ్యవసాయం అధోగతి పాలుకావడమే కాకుండా ఎన్నో ప్రమాదాలు పొంచి ఉన్నాయన్న ఆందోళన రేపుతున్నది. గ్రామీణ ప్రాంతాల్లో సైతం అరకోటి నుంచి కోటి రూపాయలకు చేరిన ఎకరం భూమి ధర మళ్లీ డమాల్ అవుతుందని రైతులు భయపడుతున్నారు. 3 గంటల కరెంట్ అయితే సాగునే బంద్ చేసుకోక తప్పదని వాపోతున్నారు. 10హెచ్‌పీ మోటర్లు బిగించాల్సి వస్తే దాని కంటే మోటర్ల జోలికే పోకుంటే బాగుంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధరణిని తీసేసి అన్ని పాత కాలమ్స్ పెట్టి కౌలుదారులకు హక్కులు కల్పిస్తే భూములపై అసలు రైతుల ఆశలు వదులుకోవాల్సిందేనన్న ఆందోళన కనిపిస్తున్నది. కౌలుదారులకు రైతుబంధు వర్తింపజేస్తే భూములు కౌలుకు దొరుకడమేమో కానీ.. భూములు పడావు పడి సాగు విస్తీర్ణం పడిపోవడం ఖాయమన్న చర్చ సర్వత్రా సాగుతున్నది.

*– యాదాద్రి భువనగిరి, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ)*

# పచ్చని బతుకులను పగబట్టిన కాంగ్రెస్

## రైతు జీవితాలతో రాజకీయ చెలగాటం



12లో..

- పూటకో మాటతో బుసలు కొడుతున్న నేతలు
- రైతు వెన్ను విరిచేలా వ్యవహారం
- మొదటికే మోస వస్తుందని రైతుల్లో భయాందోళన
- భూముల ధరలు పడిపోయే ప్రమాదం
- నిరంతర కరెంట్ స్థానంలో 3 గంటల విద్యుత్
- ఆచరణ సాధ్యం కాని 10హెచ్‌పీ మోటర్లతో దిగాలు
- వ్యవసాయంపై విరక్తి వచ్చేలా కాంగ్రెస్ చర్యలు
- సాగుభూమి తగ్గిపోయి మళ్లీ వలసలకు ఆస్కారం
- రోజుకో తీరుగా రైతు వ్యతిరేకతను
- ప్రదర్శిస్తున్న కాంగ్రెస్
- మండిపడుతున్న రైతులు, రైతు సంఘాల నేతలు

## మోత్కూరుకు కాళేశ్వరం జలాలు తీసుకొస్తాం..



మోత్కూరులో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, పక్కన బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి

బీఆర్‌ఎస్ గెలిస్తేనే మరింత అభివృద్ధి

కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతుల బతుకు ఆగమే

మోత్కూరులో బీఆర్‌ఎస్ తుంగతుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ప్రచారం

9లో..